17

సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

గురువారం | 28 మార్చి 2024 | పేజీలు 10

# సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

**160 అసెంబ్లీ 24 పార్లమెంటు స్థానాలలో కూటమిని గెలిపించండి**

**జగన్ రాయలసీమ ద్రోహి**

**టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**

పలమనేరు, మేజర్‌న్యూస్:



పలమనేరు ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి.. ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు.స్థానిక పట్టణంలోని గుడియాత్తం రోడ్డు క్రాస్ జవిలి వీధి నందు పలమనేరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ... రైతులకు సబ్సిడీలు అందట్లేదు - బిందు సేద్యం పరికరాలు మీకు అందుతున్నాయా? నిత్యావసర వస్తువులు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయా? - బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నుంచి రుణాలు అందాయా? - పొలాలకు నీళ్లు రావట్లేదు - రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు.

మిగతా 2లో



# ఫిర్యాదులుపై ఎప్పటికప్పుడు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్దిష్ట కాలపరిమితిలో క్లైమ్ లను, వచ్చిన ఫిర్యాదులను పరిష్కారం చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు.బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. క్లైమ్ లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను సకాలంలో స్పందించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతున్నదన్నారు.ఈ ఎస్ ఎం ఎస్ ద్వారా ఇప్పటివరకు 36 లక్షలను సీజ్ చేసినట్లు ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వచ్చిన ఫిర్యాదులను బృందాలకు పంపి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు,

2లో..

## రాత ప్రతుల్లోని విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

4లో..



## ఫ్లయింగ్ స్క్వాడ్ బదులుగా జీఎస్టీ అధికారులు వస్తారా....?

**ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి**

వివరాలు 3 లో

## నాయుడుపేటలో ఎర్రచందనం డంప్

4లో..



## శ్రీవారి సేవలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీ.వై చంద్రచూడ్

**తిరుమల మేజర్‌న్యూస్**

తిరుమల శ్రీవారిని భారత సుప్రీం కోర్టు ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ డీ వై చంద్ర చూడ్ ద ర్శించుకున్నారు. బుధవారం ఉదయం కుటు ంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పా ల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న జస్టిస్ డీ.వై.చంద్రచూడ్‌కు ఆలయ అధికారులు., ఆలయఅర్చకులు ఇష్టికాఫల్ స్వాగతం పలి కారు.దర్శనానంతరం రంగనాయకుల మం డప ంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించ గా.ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో జస్టిస్ డీ వై చంద్ర చూడ్ ను సత్కరించారు.



## మీ ఆడబిడ్డగా గెలిపిస్తే...అభివృద్ధి చేసి చూపిస్తా

**తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయ శ్రీ**



ఓటర్లకు అభివాదం చేస్తున్న టీడీపీ అభ్యర్థి విజయశ్రీ

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా, మీ ఆడబిడ్డగా ఆదరణ పొందడానికి మీ ఇంటికి వచ్చా మీ విలువైన ఓటుతో నన్ను గెలిపించండి అంటూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ఓటర్లను అభ్యర్థించారు.ఆమె మంగళవారం దొరవారిసత్రం మండల పరిధిలోని నెల బల్లి గ్రామంలోని గిరిజన కాలనీలోఇంటింటి ప్రచారం ప్రారంభించారు

2లో..

### ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలి

**వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్**



వైఎస్ఆర్సీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**

గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ ఆయన పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్ళి ప్రజలతోమాట్లాడారు .స్దానికులు మేరిగ మురళీధర్ కు ఘన స్వాగతం పలికారు.వైకాపా హయాంలో జరిగిన అభివృద్దిని ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్దించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్ది మేరిగ మురళీధర్ మాట్లాడుతూ

2లో..



## సి - విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

**సకాలంలో సంబంధిత అధికారులకు అందేలా చూడాలి... జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్చరిక**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సీ – విజిల్ యాప్, ఈ ఎస్ ఎం ఎస్ ఫిర్యాదులు, ఎంసీఎంసీ ఫిర్యాదుల పరిష్కారం, సన్నద్ధత, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధా న ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం సిఈఓ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో సార్వత్రిక ఎన్నికలు 2024 సన్నద్ధతకు సంబందించిన పలు అంశాలపై రాష్ట్రంలోని అన్ని జి ల్లాల ఎన్నికల అధికారులతో

మిగతా 2లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం)
6.22 (గురువారం)

సహరీ ( ఉదయం)
4.49 (శుక్రవారం )

## బైకును ఢీకొన్న కారు ఒకరు మృతి



గూడూరు రూరల్.మేజర్‌న్యూస్.. బాలయపల్లి మండలం నిండలి గ్రామానికి చెందిన .వల్లెపు వెంకటాద్రి. బైక్ మీద గూడూరు నుండి వెళ్లే మార్గమధ్యంలో తిరుపతి గారి పల్లి దగ్గర యాక్సిడెంట్ జరిగింది. కారు ఢీకొనడంతో వెంకటాద్రి అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటాద్రి కూతురు పుట్టినరోజు పండుగను పురస్కరించుకొని. గూడూరు కి వెళ్లి. బట్టలు. కేకు తీసుకుని తిరుగు ప్రయాణంలో బస్సు ని కారు ఓవర్ టాక్ చేస్తుండగా. ఈ ప్రమాదం జరిగింది. కారులో ఐదు గురు ప్రయాణిస్తుండగా వారికి తీవ్ర గాయాలు అయినాయి. ఈ మేరకు గూడూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మార్గం గుండా ఆర్డిఓ కిరణ్ కుమార్ పోవుచు ండగా ఈ సంఘటన చూసి చూసి క్షేత్ర గాత్రులను అడిగి వివరాలు తెలుసుకున్నారు .వారి కుటుంబానికి న్యాయం చేస్తానని తెలిపారు.

## మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షునిగా షేక్ రహంతుల్లా నియామకం.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**నాయుడుపేట మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ రహమతుల్లా ని యమితులైయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు రహమతుల్లా కు శుభాకాంక్షలు తెలియ జేశారు. తనపై నమ్మకం ఉంచి పదవిని అంది ం చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, పార్టీ పెద్దలకు రహమతుల్లా కృతజ్ఞతలు తెలియ జేశారు. రాబోయే ఎన్నికలలో కిలివేటి సంజీవ య్య గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని రహంతుల్లా హామీ ఇచ్చారు.

## సి - విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి



బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్ యం సంబంధిత నోడల్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా సి- విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రచారం కొరకు వాడే వాహనాలు, ర్యాలీల అనుమతుల కొరకు సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు సువిధా యాప్ నందు దరఖాస్తు చేసుకోవాలని, అందిన సదరు దరఖాస్తులను ఎన్ కోర్ యాప్ ద్వారా సంబంధిత వివిధ విభాగాల నోడల్ అధికారులు పరిశీలించి అవసరమైన అనుమతులకు చర్యలు తీసుకోవా లన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణ, సీజర్ ఆఫ్ క్యాష్, లిక్కర్, డ్రగ్స్ తదితరాలపై చెక్ పోస్టులు, స్టాటిక్ సర్వైవలెన్స్ టీంలు, సంబంధిత ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. వీటిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారులతో సమావేశమై.. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల విధులకు నియమించిన నోడల్ అధికారులందరూ సమన్వయంతో వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ఫిర్యాదులకు సంబంధించిన రిపోర్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో సంబంధిత అధికారులకు పంపేలా చూడాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా నోడల్ అధికారులందరూ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ పెంచల కిషోర్, సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:**రామచంద్రాపురం మండలం వెంకట్రామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు గురువారం విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన మొదటి స్టేట్ లెవెల్ కాన్ఫరెన్స్ లో వివిధ విభాగంలో అవార్డులు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం, నిరంజన్ బాబు తెలిపారు. ఏ.బీ.వీ.పీ, విద్యార్థి వికాస్ సమితి సంయుక్త ద్వర్యంలో గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీ నందు ఫార్మా విసన్-2024" రెండు రోజుల కాన్ఫరెన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు అవార్డులు గెలిచి నగదు బహుమతులను అందుకున్నారు. మౌఖిత ప్రదర్శన విభాగంలో బీఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న ప్రకృతి రెండు టీమ్ మొదటి బహుమతితో పాటు 80 వేల రూపాయలు నగదు బహుమతి, విభాగంలో పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో బీ ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న హర్షిత టూ టీమ్ రెండవ బహుమతితో పాటు 6000 రూపాయలు నగదు బహు మానాన్ని కేస్ స్టడీ అనాలసిస్ విభాగంలో ఫార్మా డి, చివరి సంవత్సరం చదువుతున్న స్టెఫనియా రెండవ టీమ్ మొదటి బహుమతితో పాటు 8 వేల రూపాయలు నగదు బహుమానాన్ని, ఇంటరాక్టివ్ టెక్నాలజీ ప్రదర్శన విభాగంలో ఫార్మా డి, చెందిన తనూజ రెండు భారతి మొదటి బహుమతితో పాటు 8 వేల రూపాయలు నగదు బహుమానాన్ని, క్విజ్ విభాగంలో కరుణాకర్ రెండవ విభాగంలో వంశీ కన్సేలేషన్ తో బహుమతి పాటు 1500 రూపాయలు నగదు బహుమానాన్ని అందుకున్నట్లు సన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎం, సుమలత అధ్యక్షతన బృందం అభినందించారు.

మొదటిపేజీతరువాయి....

## మీ ఆడబిడ్డగా గెలిపిస్తే... అభివృద్ధి చేసి చూపిస్తా



. అభ్యర్థికి ఆ గ్రామంలో మేళ తాళాలతో స్వాగతం పలికారు. ప్రతి గృహాన్ని సందర్శించి చంద్రబాబు నాయుడు ప్రజాభివృద్ధిలో అమలు చేయబోయే హామీలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాలనుఅందిస్తూ,మీ విలువైన ఓటును తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నాకు చేయాలని గ్రామంలోఓటర్లను కోరడం జరిగింది. అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రచారంలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పా టుచేసిన సమావేశంలోమాజీ ఎంపీ, నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, నారాచంద్రబాబు నాయుడు అన్ని విధాల ఆలోచించి నెలవల విజయశ్రీని అభ్యర్థినిగా ప్రకటించడం హర్షనీయమన్నారు. అందరం కలిసికట్టుగా పార్టీకి పని చేసే అభ్యర్థి విజయ శ్రీ గెలిపించుకోవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అభ్యర్థి ఎంపికలో పార్టీ ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండా ఎంపిక చేశారు అన్నారు. తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్న, పార్టీలో ఉన్న కొందరు కోవర్టులుగా మారి వైయస్సార్ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని గుర్తు చేశారు. కొందరు పత్రిక విలేకరులు పనికట్టుకుని, తటస్థంగా వ్యవహరిస్తున్న నాయకులు చెప్పే మాటలను తప్పుడు వార్తలుగా చిత్రీకరించడం మంచిది కాదని గుర్తు చేశారు. ఏది ఏమైనా అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించి, తెలుగుదేశం పార్టీ సిద్ధంతాల ప్రకారం నడుస్తున్న ప్రతి నాయకుడు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తెలియపరిచారు. నెలవల విజయశ్రీ మీ ఇంటి బిడ్డగా, మీ ఆడపడుచు గా భావించి మీ విలువైన ఓటుతో విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కిషోర్ నాయుడు అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, మాజీ జడ్పిటిసి ఇట్లగుంట రత్నయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఆర్గనైజర్ దార్ల రాజేంద్ర, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఒలిపి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు ఉదయ్ కుమార్, బాబు, మాజీ సర్పంచులు యాగాని కృష్ణమూర్తి, జాన్ రమేష్, మునెమ్మ, పరంధామయ్య రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎస్. కె షబీర్, నాయకులు కిషోర్ నాయుడు, నాగేంద్ర నాయుడు, ముత్యాలయ్య, మహిళా నాయకులు తిరుపతి పార్లమెంటు మహిళ కార్యదర్శి సుజాత, నాయుడుపేట మహిళా అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, నియోజకవర్గ మహిళా కార్యదర్శి ప్రమీలమ్మ, మరియు భవాని, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆర్దికాభివృద్ది సాధించాలంటే
### వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలి

.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి సమర్దవంతంగా అమలు చేశారన్నారు.కులమతాలకు అతీతంగా పథకాలు నేరుగా లబ్దిదారులకు అందించిన ఘనత ఆయనదేనని కొనియాడారు.వచ్చే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే వీలుంటుందని,వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోమిడి శ్రీనివాసులు, నాగులు,సురేష్ రెడ్డి,గిరిబాబు,కోదండరామయ్య,సాయి ,హాషిమ్, పూర్ణ,అశోక్,బాలు,అల్తాఫ్,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

టీడీపీ పెట్టిన పథకాలు అన్నీ జగన్ తీసేశారు. మీ బతుకుల్లో చీకటి నింపిన వ్యక్తులను గుర్తించండి. రాయలసీమ ఒకప్పుడు రతనాల సీమ రాయలసీమ ఇప్పుడు ఎడారిగా మారే పరిస్థితి వచ్చిందన్నారు.సీమ సాగునీటి రంగంలో ఎన్టీఆర్ మార్పు తెచ్చారు. రాయలసీమకు నేనున్నానని ఎన్టీఆర్ ధైర్యం ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి-గాలేరును ఎన్టీఆర్ ప్రారంభి ం చారు.సీమ ప్రాజెక్టులను టీడీపీ సర్కారు పరుగులు పెట్టిందన్నారు. ఇవాళ ముసుగు వీరుడు బయటకు వస్తున్నాడు.ముసుగు వీరుడు పరదాలు దాటి బయటకు వస్తున్నాడు. జగన్?కు ఖాళీ వీధులు స్వాగతం పలకాలి. జగన్?కు ఏ ఒక్కరూ స్వాగతం పలకొద్దు జగన్?కు సహకరిస్తే సీమకు అన్యాయం చేసినవారు అవుతారు.జగన్ రాయలసీమ ద్రోహి.. ఆయన్ను స్వాగతించకూడదన్నారు. రాయలసీమకు రాకూడదని జగన్?ను జనం అడ్డుకోవాలి జగన్ ఒక్కసీమ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. టీడీపీ 90 శాతం పూర్తిచేసినాఈ ప్రభుత్వం 10శాతం పూర్తి చేయలేకపోయా రన్నారు.జగన్ 102 ప్రాజెక్టులు రద్దు చేశాడు. ఉమ్మడి చిత్తూరులో 25 ప్రాజెక్టులను జగన్ రద్దు చేశాడు. జగన్ ఒక్క ఛాన్స్ అన్నాడు.పిడిగుద్దులు గుద్దాడు - ఒక్క సాక్షి పేపర్?కు జగన్ వేల కోట్ల ప్రకటనలు ఇచ్చుకున్నాడు. సీమ ప్రాజెక్టులకు మాత్రం జగన్ సరిపడా నిధులు ఇవ్వలేదు. జగన్?ను ఇంటికి పంపేందుకు మేము సిద్ధం - హంద్రీనీవాను పూర్తి చేశాను.. సీమకు నీళ్లు వచ్చాయి. గండికోట పూర్తి చేసి పులివెందులకు కూడా నీళ్లు ఇచ్చా - చిత్తూరు జిల్లాలో జగన్ ఒక్క చెరువుకైనా నీళ్లు ఇచ్చారా? - రాయలసీమను జగన్ పూర్తిగా నాశనం చేశాడు.ప్రజాగళాన్ని మొదటగా పలమనేరులోనే ప్రారంభించా - పలమనేరు మీటింగ్ సూపర్ హిట్ ఎక్కడ చూసినా జనమే - పది రూపాయలిచ్చి వంద దోచేసే జలగ..జగన్ - సంపద సృష్టిస్తాం.. సమాజానికి పంచుతాం జగనం గెలవాలంటే.. జగన్ దిగిపోవాలి.బీజేపీతో కలిసినందుకు జగన్ మమ్మల్ని విమర్శిస్తున్నారు. -జగన్ ఐదేళ్లపాటు బీజేపీ సర్కారు బిల్లులకు మద్దతిచ్చారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చారా? రాష్ట్రం కోసం ఎన్టీఏలో చేరితే మమ్మల్ని జగన్ విమర్శిస్తున్నాడు.మేం గతంలో ఎన్డీయేలో ఉన్నప్పుడు కూడా మైనార్టీలకు అన్యాయం జరగలేదు. మైనార్టీల కోసం ఎన్నో పథకాలు అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పలమనేరులో మిస్బా కుటుంబాన్ని అన్యాయం చేశారు. వైసీపీ వేధింపులతో మిస్బా కుటుంబం వలస వెళ్లింది. మిస్బా వంటి మైనార్టీ అమ్మాయిలు చదువుకోవడమే నేరమా? - ఎవరు తప్పుచేసినా దండిస్తేనే దారికొస్తారు. తప్పుచేస్తే చూస్తూ ఊరుకుంటే పేట్రేగిపోతారు. ఎక్కడ భూములు కనిపించినా వైసీపీ నాయకులు వదలట్లేదు ఆలయ భూములు కూడా కబ్జా చేస్తున్నారు.చివరికి ఇళ్లను కూడా కబ్జా చేసే పరిస్థితి వస్తుంది. మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో చిత్తూరు జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షులుదీపికా కృష్ణమూర్తి రాజ్యలక్ష్మి, 15వ వార్డ్ కౌన్సిలర్ బిఆర్సి కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీరాములు రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రబాబు సంవత్సరంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోఆర్ వి బాలాజీ, రూపేష్, సుబ్రహ్మణ్యం గౌడు, గిరి, నా గరాజా,ఖాజా, శ్రీధర్, మదన్,లోకేష్,సుబ్బ నాగయ్యా ,సుదర్శన్ బాలాజీ, భాస్కర్,అఫ్రోజ్,మా భాష,పర్వీ న్,ప్రమీల,వెంకటరమణారెడ్డి,గిరిధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులుపై ఎప్పటికప్పుడు పరిష్కారం

కౌంటింగ్ సెంటర్ కు సంబంధించి నివేదిక పంపడం జరిగిందని,. ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని ప్రచారానికి సంబంధించి అనుమతులు ఆన్లైన్ ద్వారానే ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటర్లకు మరింతగా అవగాహన కల్పించే కార్యక్రమము చేస్తున్నామని, కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన చర్యలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేయడం జరుగు తున్న దన్నారు. కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బదులుగా జీఎస్టీ అధికారులు వస్తారా....?

**బొజ్జల సుధీర్ రెడ్డి ప్రశ్న...! సీయాప్ లో ఫిర్యాదు చేయాలని సలహా...ఎన్నికలకు సిబ్బంది కొరతట**



మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**రేణిగుంటలో రెండో రోజు కొనసాగుతున్న వైసిపి ప్రచార సామాగ్రి డంపింగ్ గిడ్డంగి పై మరో గోదాం పై తెలుగుదేశం నాయకులు సోదాలు నిర్వహించారు. గోదాం వద్ద భారీగా చేరుకున్న తెలుగు దేశం నాయకులు. బుధవారం రేణిగుంట పిసిఆర్ గిడ్డంగి వద్దకు చేరుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి , తిరుపతి తుడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మంగళవారం నుంచి జరిగినటువంటి ఘటనా పై ఆరాధిస్తూ స్తానిక నాయకులతో వివరాలు అడిగి తెలుసుకుంటు గిడ్డంగిలో వైసిపి ప్రచార సాధనాలు భారీ నిల్వలు ఉన్నప్పటికి ఇంతవరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వివరించడం ఏంటని ఈ వైసిపి నాయకులూ యంత్రాంగం ఎన్నికల నియమావళినీ ఉల్లంఘించి వ్యవహరిస్తున్న ఎన్నికల అధికారులు ఇంత వరకు చర్యలు తీసుకుపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. రేణిగుంట పిసిఆర్ గోదాము వద్ద ఇంత భారీ స్థాయిలో వైసిపి ప్రచార సాధనాలు నిల్వ ఉండడం పై ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు అంటూ అధికారులను ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల వేళ ప్రజలను ప్రలోభాలతో చేతి గడియారాలు, గొడుగులు వంటి 52 రకాల వస్తువులతో ప్రజలను మభ్యపెట్టే విధంగా వైసిపి ప్రచార సాధనాలను ఈ గిద్దంగిలో నిర్వహించారని అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో భారీ స్థాయిలో మద్యం, డబ్బు ఉన్నాయంటూ టిడిపి నాయకులూ బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో ఇంత జరుగుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు కానీ, అధికారులు కానీ పోలీసులు గాని, చూసి చూడనట్టు వ్యవహరించడంలో అంతర్యం ఏమిటని అని ప్రశ్నించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో తిరుపతి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కు ఫిర్యాదురు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కలెక్టర్ తీరు బాధాకరం....కలెక్టరు స్పందన తమకు సంతృప్తి కలిగించలేదన్నారు. తాను మొదటి సారి కలెక్టరుగా వచ్చానని... ఎన్నికల నిబంధనలపై పుస్తకాలు చదువుతూ నేర్చుకుంటున్నానని చెప్పడం బాధాకరమన్నారు. అందుకే ఎన్నికల వేళ తిరుపతికి సీనియర్, అనుభవం ఉన్న కలెక్టరును నియమిస్తే బాగుంటుందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం మధ్యాహ్నం డంప్ గుర్తిస్తే 24 గంటల తరువాత అధికారులు రావడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అది కూడా ఎన్నికల అధికారులు రాకుండా జీఎస్టీ అధికారును పంపడం ఏమిటన్నారు. జీఎస్టీ అధికారులకు ఎన్నికల తాయిలాలకు ఏమిటి సంబంధం అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిలదీశారు. ఈ విషయమై కలెక్టరును ప్రశ్నిస్తే... సీ యాప్ లో ఫిర్యాదు చేయాలని ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే సామాగ్రి, డబ్బు దొరికినపుడు మొదట సీజ్ చేసి... ఆ తరువాత తగిన చర్యలు తీసుకోవాలని ఓ అభ్యర్థిగా తాను డిమాండు చేస్తున్నానన్నారు. ఒక గోదాము పరిశీలనకే పుణ్యకాలం గడిపేస్తే... మిగిలిన మూడు గోదాములు ఎపుడు తనిఖీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఇలా చేస్తే తాము ఎన్నికల ప్రచారం చేసుకోవాలా..? లేక గోదాము దగ్గర కాపలా ఉండాలో అధికారులు చెప్పాలన్నారు. ఎన్నికల వేళ మండలానికి ఒకే ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ పెట్టడం ఏమిటన్నారు. ఇలా ఎందుకు చేశారని ప్రశ్నిస్తే తమ వద్ద సిబ్బంది లేరని కలెక్టరు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా చెప్పడం చాలా విచారకరమన్నారు. తమ పార్టీ నేతలే పట్టుకుని అధికారులకు అప్పగిస్తే. వారు సీజ్ చేయక పోతే తాము ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఈ వ్యవస్థ, ప్రభుత్వం ఎలా ఉందో ఈ సంఘటనే నిదర్శనమన్నారు. ఈ తాయిలాలు నిల్వపై ఎన్నికల కమిషనుకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం చేయాల్సిన పని తాము చేస్తున్నామన్నారు. వ్యవస్థ ఏ విధంగా ప్రజలందరూ ఆలోచించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంత జరుగుతున్నప్పటికీ శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి సరిగా స్పందించక పోవడం బాధాకరమన్నారు. అవసరమైతే రిటర్నింగ్ అధికారిని మార్చాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికల కమిషనుకు విజ్ఞప్తి చేశారు.

## వైఎస్ఆర్సీపీలోకి మిథిలేష్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



మిథిలేష్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయతీకి చెందిన మిథిలేష్ వైఎస్ఆర్సీపీ కండువా కప్పుకున్నారు. బుధవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. టిడిపిలో కార్యకర్తకు గుర్తింపే ఉండదన్నారు. యువతకు రాజకీయ భవిష్యత్తు వైఎస్ఆర్సీపీ లో మాత్రమే ఉంటుందని మిథిలేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయం కోసం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అత్యధిక మెజారిటీ నమోదు కానుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిమాపక శాఖకు రూ 2.75 లక్షల విలువైన పరికరాలను**

## అందించిన ఐఎంఓపి పరిశ్రమ



అగ్నిమాపక శాఖకు పరికరాలను అందచేస్తున్న దృశ్యం

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:**శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన ఇండియా మెటల్ వన్ స్టీల్ ప్లేట్ ప్రాసెసింగ్ (ఐఎంఓపి) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ,తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా అగ్నిమాపక శాఖకు విపత్తులను ఎదుర్కొనేందుకు అవసరమైన పలు పరికరాలను వితరణ ఇచ్చింది.తిరుపతి జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ మరియు ఫైర్ ఆఫీసర్ అభ్యర్థన మేరకు పవర్ రంపాలు,జనరేటర్ తో పాటు 2.75 లక్షల రూపాయల విలువైన పలు పరికరాలను విరాళంగా అందచేశారు.శ్రీసిటీ అగ్నిమాపక కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్ర మంలో ఐఎంఓపి మేనేజింగ్ డైరెక్టర్ తైజో ఇవామీ నుండి పరిక రాలను స్వీకరించిన జిల్లా అగ్నిమాపక అధికారి రమణ య్య,తమ అభ్యర్థనకు వెంటనే స్పందించిన ఐఎంఓపి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో ఐమాప్ సీఎస్సార్ చర్యలను అభినం దించారు.ఈ ప్రాంత భద్రత,సమాజ శ్రేయస్సు పట్ల ఐమాప్ ని బద్ధతకు ఇది సాక్ష్యంగా నిలుస్తుందన్నారు.ఐఎంఓపి అసిస్టెంట్ ఎండీ హిరొకి ఇమై,సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ తానెగావా, హరిహరన్,శ్రీసిటీ ప్రతినిధులు రమేష్ కుమార్, వై.రమేష్, భగవాన్,సురేంద్ర కుమార్,శ్రీసిటీ ఇన్చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**రాజారెడ్డిని పరామర్శించిన**

## తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎ.రంగంపేట పంచాయతీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తండ్రి, సీనియర్ నాయకులు రాజా రెడ్డిని పరామర్శించారు. బుధవారం ఎ.రంగంపేటలోని వారి నివాసం వద్దకు మోహిత్ రెడ్డి చేరుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాజారెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. మేమంతా ఉన్నామంటూ, ధైర్యంగా ఉండాలని చేతిలో చేయి వేసి భరోసా కల్పించారు. మోహిత్ రెడ్డి వెంట డివిజన్ అధ్యక్షులు బోస్ చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.



రాజారెడ్డిని పరామర్శిస్తున్న మోహిత్ రెడ్డి

## అర్చకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**గుండాకరం విజయభాస్కర్ శర్మ**



**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:**కాకినాడలోని పెద్ద శివాలయం నందు అర్చకులుగా పని చేస్తున్న ఇద్దరిపై దుర్భాషలాడటమే కాక దాడి చేసిన వైసిపి నాయకుడిని కఠినంగా శిక్షించాలని అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం (ఏబీబీఎం) చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల జోనల్ ఇంచార్జ్ గుండాకరం విజయభాస్కర్ శర్మ, సంఘం రాష్ట్ర సలహాదారు వై.గురు ప్రసాద్ శర్మ, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి వి.నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో వారు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో గతంలో గుడులపై దాడి చేసిన వారు ఇప్పుడు గుడిలో అర్చకులపై దాడి చేయడమే కాక కాలితో తన్నడం దుర్మార్గమన్నారు. అర్చకుల పాదాలను మొక్కే హిందూ సంప్రదాయం మనది. అలాంటి అర్చకులను కాలితో తనడాన్ని అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం తీవ్ర ంగా ఖండిస్తోందన్నారు. ఇకమీదట ఏ ప్రభుత్వం కానీ పార్టీల నాయకులు లేక వారి అనుచరులు కానీ అర్చకు లు,పురోహితులు, బ్రాహ్మణుల జోలికి వస్తే తాటతీస్తామని,దేశవ్యాప్తంగా దేవాలయాలకు తాళాలు వేసి నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరి ంచారు.

### పెద్దపంజాణిలో వాలంటీర్లు రాజీనామాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్**:పెద్దపంజాణి మండలంలో వాలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రమైన పెద్దపంజాణి సచివాలయంలో మంగళవారం 9 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం తెలిపారు. తాజాగా పెద్దపంజాణి మండలం చలమంగళం గ్రామపంచాయతీలో 17 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటూ ప్రచారాలు నిర్వహించరాదని సూచించడ ంతో వాలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు.

## వైసీపీ ప్రభుత్వానికి దళితులే బుద్ధి చెప్పాలి : నెలవల

**చెంబేడులో టీడీపి ప్రచార కార్యక్రమం... అభ్యర్థి విజయ్ శ్రీకి ప్రజలు బ్రాహ్మరథం**

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న నెలవల, పరసా, ఉయ్యాల**



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి దళితులే బుద్ధి చెప్పాలని సూళ్లురుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.మండలంలోని చెంబేడు గ్రామం నందు స్థానిక నాయకులు మల్లికార్జున్ రెడ్డి,మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి, బీజేపీ,జనసేన ఉమ్మడి అభ్యర్థి డా. నెలవల విజయ్ శ్రీ ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం , మాజీ మంత్రి పరసా వెంకటరత్నం , సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం లేని విధంగా వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో దాదాపు ముప్పై మందికి పైగా దళితులని వారి పొట్టన పెట్టుకున్నారని వారు మండిపడ్డారు.రాష్ట్రంలో దళితుల వ్యతిరేక పాలన కొనసాగుతుందని, ఈ 70 ఏళ్ల స్వాతంత్ర చరిత్రలో ఏనాడైనా దళితులకు ఇంత అన్యాయం జరిగిందా అని వారు ప్రశ్నించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి దళితులంటే చిన్నచూపని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎంతోమంది దళితులకు సబ్ ప్లాన్ నిధులు, సబ్సిడీ రుణాల ద్వారా ఎంతోమంది ఆర్థికంగా బలపడ్డారని వారు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సి ఎస్టీ బిసి సబ్ ప్లాన్ నిధులను సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రక్క త్రోవ పట్టించి దళితులని అన్యాయం చేశారని అన్నారు.చెంబేడు పంచాయితీ నందు వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి అనేది జరగలేదని వారు తెలియ చేసారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య , జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, టిడిపి సీనియర్ నాయకులు పేరం మధు నాయుడు , దామెర ప్రసాద్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు వేలూరు రమణయ్య, హరి నాయుడు, సిద్దలయ్య నాయుడు , మునీంద్ర,పాలచ్చురు నరేంద్ర యాదవ్, మారాబత్తిన గురవయ్య , రాపూరు పరశురాం స్థానిక జనసేన యువత నలుగూరు విజయ్, చింతపూడి సాయి,కుపేంద్ర, మద్దాలి వంశీ ,పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్**

మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు ఈనెల 18 నుంచి 27 వరకు మండల కేంద్రంలో రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామసులు మాట్లాడుతూ వేసవిలో ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా ప్రమాదాలు నిర్వహించే ప్రాంతానికి వెళ్లకుండా ఇంటి దగ్గరే తగు జాగ్రత్త తీసుకోవాలని కోరుతున్నారు.

# రాత ప్రతుల్లోని విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి




తాళపత్రాలను చూస్తున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ డివై చంద్రచూడ్

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై చంద్రచూడ్

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్.** కొన్ని వేల సంవత్సరాల క్రితమే మహర్షులు, రుషులు, పెద్దలు ఎంతో విజ్ఞానాన్ని, శాస్త్ర సాంకేతిక అంశాలను నిక్షిప్త పరచిన రాత ప్రతులను (మాన్యు స్క్రిప్ట్స్) భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ అన్నారు. శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో టీటీడీ వేద విశ్వవిద్యాలయంచే సంరక్షిస్తూ డిటిలైజేషన్ చేస్తున్న తాళపత్రాలను బుధవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై చంద్రచూడ్ సందర్శించారు. విశ్వవి ద్యాలయంచే సంరక్షింపబడుతున్న వేద, వేదాంగా,ఆగమ,పురాణ,ఇతి హాస, న్యాయ మరియు దర్శనాలకు సంబంధించిన తాళపత్రా లను వాటి సంరక్షణ ప్రక్రియను డిజిటలైజేషన్ ప్రక్రియను, వాటి ప్రచుంణ విధానాన్ని గూర్చి ఆ చార్య ఏ.వి రాధేశ్యాం వివరించారు.అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యా య మూర్తి మీడియాతో మాట్లాడారు. ఈ రోజు చాలా సంతో షంగా ఉంది, అత్యంత పురాతనమైన తాళ పత్ర గ్రంథా లు ఇక్కడ అద్భుతంగా రక్షించబడు తున్నా యన్నారు. ఇక్కడ ఉన్న పురాతన న్యాయ శాస్త్ర గ్రంథాల గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఆ కాలంలో ఉన్న నాగరికతలో న్యాయం ఎలా ఉండేది, న్యాయ విద్యను ఎలా అభ్యసించే వారు, పురాతన న్యాయ శాస్త్రం యొక్క లక్ష్యం ఏమిటి మొదలైన విషయా లు ఆచార్యులు వివరించినట్లు తెలిపారు. ఈ పురాతన తాళపత్ర గ్రంథాల రక్షణ దేశ వ్యాప్తంగా చేయాలన్నారు. ఈ తాళపత్ర గ్రంథాల సంరక్షణ, పరిశోధన, ప్రచురణ, ఫలితాలు కేవలం భారత దేశానికే కాక విశ్వవ్యాప్తంగా మానవులందరి శ్రేయస్సుకు దోహదపడతాయని నేను దృఢంగా నమ్ముతున్నాని చెప్పారు. టీటీడీ ఇలాంటి వేద విశ్వవిద్యాలయాన్ని నడపటం, అందులో మన పురాతన సనాతన తాళపత్ర సంపదను సంంక్షించడం చాలా ఆనందం కలిగించిదని, వేదమంత్ర పఠనం వింటుంటే మన స్సు చాలా ప్రశాంతంగా ఆనందంగా ఉందని తెలిపారు. కార్యనిర్వాహణాధికారి ఏ.వి ధర్మారెడ్డి, సంయుక్త కార్యనిర్వహణా ధికారి వీరబ్రహ్మం, విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య, రాధా గోవిందత్రిపాఠి, జాతీయ సంస్కృతి విశ్వవి ద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి, సంకా య ప్రముఖులు, ఆచార్యగోళి సుబ్ర హ్మణ్య శర్మ, తాళపత్ర సంరక్షకురాలు, విజయలక్ష్మి, ఫైనా న్స్ ఆఫీసర్ అంజిరెడ్డి, పి ఆర్ ఓ డా.టి .బ్రహ్మా చార్యులు విశ్వవిద్యాలయ అధ్యాపకులు సిబ్బంది పాల్గొ న్నారు.

## కాంగ్రెస్ గూటికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి స్వామి మేనల్లుడు



షర్మిలమ్మకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న రమేష్

**కార్వేటినగరం(మేజర్‌న్యూస్)** కార్వేటినగర్ మండలం పాదిరి కుప్పం పంచాయతీ చెందిన రమేష్,రా ష్ట్ర ఉపముఖ్యమంత్రిఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి వ్యక్తిగత కార్యదర్శి రమేష్ మరియు అతని మేనల్లుడు వైఎస్ఆ ర్సిపి నుంచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు పార్టీ అది, ష్టానం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి అభ్యర్థిగా సీట్ కేటాయిస్తే పోటీకి సిద్ధమన్నారు, పార్టీ తీర్థం పుచ్చుకోవడంతోమండలంలో వ్యతిరేకవర్గం ప్రారంభమైంది.

## వైభవంగా కుంభాభిషేక మహెూత్సవం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయతీ తాటిమాకులపల్లి గ్రామంలో బుధవారం కుంభాభిషేక మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచి కామాకోటి పీఠాధిపతుల ఆశీర్వాదంతో గ్రామంలో నూత నంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ వల్లి దేవ సేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు శ్రీ నాగాలమ్మ స్వామి, అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్టింపజేశారు. విగ్రహాలకు పూజాది కార్యక్రమాలు, హెూమాలు, జపాలు నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకుల మధ్య కుంబాభిషేక మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది.



హెూమం నిర్వహిస్తున్న దృశ్యం

### సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై...

# వెల్లువెత్తుతున్న ప్రజాధరణ

**మేలు జరిగిందని భావిస్తేనే.. వైఎస్సార్సీపీకి ఓటు వేయమని చెప్పండి**

**బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు....ఆత్మీయ సమావేశంలో తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి...2వ రోజు చంద్రగిరిలో పార్టీ శ్రేణులతో భేటీ**



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా సాగిస్తున్న పాలన పట్ల ప్రజాధరణ వెల్లువెత్తుతోందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 2వ రోజు చంద్రగిరి మండలంలో ఎ. రంగంపేట, ఐతేపల్లి డివిజన్ ల పరిధిలో పార్టీ శ్రేణులతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భేటీ అయ్యారు. చంద్రగిరి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి పలువురు సీనియర్ నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. మీ వెంటే మేము ఉంటామంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నుంచి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మేలు చేశారని భావిస్తేనే.. వైఎస్సార్సీపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక, రాజకీయ సాధికారత కల్పించి సీఎం జగన్ చరిత్రలో సువర్ణధ్యాయన్ని లిఖించారని కొనియాడారు. 99 శాతం ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలు చేసి.. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను ఎన్నికల వరకే పరిమితం చేసే పార్టీలకు కనువిప్పు కలిగించార న్నారు. చంద్రగిరి నియోజకర్గం అభివృద్ధిలో తిరుపతి మహా నగరంతో పోటీ పడేలా తీర్చిదిద్దామని తెలియజేశారు. ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు విరివిగా కొనసాగుతున్నాయని వివరించారు. పేదల పెన్నిధిగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విరాజిల్లుతున్నారని తెలియజేశారు. పేదలకు అవసరమైన విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలను అందించారని గుర్తు చేశారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి బాట వేశారన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి భరోసా కల్పించారన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసే విధంగా ప్రజలు సహకరిం చాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారీతో గెలిపించి సీఎం జగన్ కు కానుకగా ఇద్దామని పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు. తిరుపతికి సమీపంలో ఉన్న చంద్రగిరిని మహా నగరం స్థాయిలో అభివృద్ధికి శ్రీకారం చుడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తన స్నేహితున్ని సన్మానించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ వీధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్నేహితుడు త్యాగరాజును పుత్తూరులో జరిగిన ప్రజాగళం సభకు హాజరైన ఆయన ఘనంగా సన్మానించారు. కార్వేటినగరం వేణుగోపాల స్వామి ఆలయం సమీ పంలో 150 అడుగులు చంద్రబాబు నాయుడు కటౌట్ ఏర్పాటు చేయ డం అభినందనీయమని, రాను ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజ యానికి కృషి చేయాలి సూచిం చారు. వీరి వెంట దేశం పార్టీ అభ్యర్థి థామస్, నియో జవర్గం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమాను లు పాల్గొన్నారు.



తన స్నేహితున్ని సన్మానిస్తున్న దృశ్యం

## నాయుడుపేటలో ఎర్రచందనం డంప్

**51 ఎర్రచందనం దుంగలు స్వాధీనంతో పాటు ఒకరు అరెస్ట్**



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్ :**జిల్లా పరిధిలోని నాయుడుపేట సమీపంలో అత్తివరం అటవీ ప్రా ంతంలో ఎర్రచందనం భారీ దంపును టాస్క్ ఫోర్సు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీని వాస్ ఆదేశాలుతో డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో కడప సబ్ డివిజన్ ఆర్ ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ ఎస్ ఐ నరేష్ టీమ్ మంగళవారం జిల్లా పరిధిలోని వెంకట గిరి మార్కెట్ చెక్ పోస్ట్ నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేస్తూ బాలయ్యపల్లి మండలం నాయుడుపేట రేంజ్ లోని అత్తివ రం పరిధిలోని అటవీ ప్రాంతాల్లో కూబింగ్ చేపట్టారు.నాయుడుపేట సమీపంలోని అత్తివరం అటవీప్రాంతంలో 51ఎర్రచందనం దుంగలను స్వాధీనంతో పాటు స్మగ్లర్ ను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని చుట్టుముట్టగా టాస్క్ ఫోర్స్ సిబ్బందిని చూసి వారు పారిపోయే ప్రయత్నం చేశా రు. వారిలో ఒకరిని పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసు లకు ప ట్టుబడ్డ స్మగ్లర్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరుకు చెందిన సయ్యద్ ముక్తియార్ ఎలియాస్ బాషా (27)గా గుర్తించారు. అ తన్ని విచారించగా సమీపంలో ఎర్రచందనం దుంగలు దాచి ఉంచిన డంప్ చూపించాడు. అక్కడ 46 ఎర్రచందనం దుంగలతో పాటు. మరో 5 ఎర్రచందనం వృక్షాల వేర్లు ఉన్న వాటిని స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నాయుడుపేట కు చెంది న ఆంబోతుల రంగయ్య, ఆంబోతుల శివ కోసం గాలిస్తున్నారు. వీరిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్లో టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ద

## గోవింద నామస్మరణతో మారు మ్రోగిన చావాలి లింగమ నాయుడు పల్లి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**తిరుపతి జిల్లా,వరదయ్యపాలెం మండలం, చావాలి లింగమ నాయుడు పల్లి గ్రామం నందు శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ మహా సంప్రోక్షణం(మహా కుంభాభిషేకం)ను ఋత్వికుల వేద మంత్రోచ్ఛారణతో, ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు,భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు.బుధవారంఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ, ఆరు గంటలకు పైన ఆరవకాల హెూమాలు, తత్వ హెూమం, మూలమూర్తి హెూమం నిర్వహించగా,9 గంటలకు 108 రకాల షణ్ణపతి హెూమ ద్రవ్యాలతో మహా పూర్ణాహు తి,కలిశోద్వాసన, ప్రధాన కుంభం ఆలయ ప్రదక్షణ, మహా సంప్రోక్షణం(మహా కుంభాభిషేకం),అలంకారం,ప్రాణ ప్రతిష్ట నైవేద్యం,విశ్వరూప దర్శనం,అర్చన,పెద్ద శాత్తుమొర, హారతి తీర్థ ప్రసాద వినియోగం ఘనంగా నిర్వహించారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం,సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించారు.రాత్రి 8 గంటలకు అన్నమాచార్య నాట్యమండలి ప్రాజెక్టు వారిచే పాటకచేరి,రాత్రి 10 గంటలకు గ్రామోత్సవం నిర్వహించబడునని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.కాగా నేడు (గురువారం)సాయంత్రం మూడు గంటలకు వసంతోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ దర్మకర్తలు యన్నం విజయభాస్కర్, యన్నం త్యాగరాయం,గ్రామ పెద్దలు కోరారు.



మహా సంప్రోక్షణ దృశ్యం



చంద్రబాబు నాయుడుతో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు

# చంద్రబాబు నాయుడుతో మాజీ ఎమ్మెల్యేల బేటీ

### - ఇరువురు రాజకీయ భవిష్యత్తుకు హామీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో పర్యటనలో వున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తనను వచ్చి కలవాలని ఇరువురు నేతలకు కబురు పంపారు, ఎమ్మెల్సీ రామ భూపాల రెడ్డి మంగళవారం సాయంత్రం చంద్రబాబు నాయుడు సందేశాన్ని యస్సీవీ నాయుడుకు అంద జేశారు. ఆ మేరకు యస్సీవీ నాయుడు, మునిరామయ్య, యస్సీవీ దిలీప్ కుప్పం బుధవారం ఉదయం చేరుకున్నారు. యస్సీవీ నాయుడు, మునిరామయ్య చంద్రబాబు నాయుడుతో ప్రత్యేకంగా బేటి అయ్యారు. చంద్రబాబు నాయుడు బిజీ షెడ్యూల్ లో వున్నా ఇరువురు మాజీ ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఇరువురు నేతల సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిసింది. ప్రధానంగా తిరుపతి పార్లమెంటు స్థానంలోని శాసన సభ నియోజకవర్గాల రాజకీయ పరిస్థితులు ఈ బేటీలో చర్చకు వచ్చాయి. ఇరువురు మాజీ ఎమ్మెల్యేలు ఎట్టి దాపరికం లేకుండా నియోజకవర్గాల్లోని పరిస్థితులు చంద్రబాబు నాయుడుకు నివేదించారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కూడా వీరి వాదనతో ఏకీభ వించినట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వలన టిడిపి టికెట్ ఇవ్వలేక పోయినట్టు చంద్రబాబు యస్సీవీ నాయుడుకు చెప్పారట. అయితే ఇప్పుడు అంత కన్నా ఎక్కువ బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు నాయుడు యస్సీవీ నాయుడుకు సూచించినట్లు తెలిసింది. శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని చంద్రబాబు యస్సీవీ నాయుడుకు సూచించారు. ఇరువురు మాజీ ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్తు తను చూచుకుంటానని కూడా ఆయన హామీ ఇవ్వడమే కాకుండా శ్రీకాళహస్తిలో బహిరంగ సభలోనే పబ్లిక్ చెబుతానని కూడా చెప్పినట్లు తెలిసింది.

# ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి

### – ఏఆర్వో కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గ పరిధిలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ద్వారా ఓటరు చైతన్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా చేపట్టాలని ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ స్వీప్ నోడల్ టీంను ఆదేశించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై నోడల్ టీం అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాలను పోలింగ్ బూత్ స్థాయిలో చేపట్టాలన్నారు. కొత్తగా ఓటు హక్కునమోదు చేసుకున్న యువ ఓటర్లు, మహిళలు, వృద్ధులకు ఓటు హక్కు ప్రాధాన్యత, నైతికంగా ఓటు హక్కు వినియోగం, ఈవీఎం వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక, అతి సమస్యత్మక ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటర్లను చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలను రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన పెంచాలన్నారు. "నేను తప్పకుండా ఓటు వేస్తాను" అనే స్వీప్ సందేశాన్ని ఓటర్లలోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. చేపట్టబోయే స్వీప్ కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలి

### - చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణకు సంబంధించి రోజు వారి నివేది కల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, 172 చిత్తూరు నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివా సులు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల 2024లో బాగంగా బుధవారం డీఆర్డీఏ సమావేశం హాల్లో నందు డిఆర్ఓ బి. పుల్ల య్యతో కలసి ఎన్నికల్లో నోడల్ ఆఫీసుర్లు నిర్వహించవలసిన బాద్యతల పై ఏర్పాటు చేసిన నివేదికల రిజిస్టర్లు నిర్వహణకు సం బంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో బాగంగా ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ రావడం జరిగిందని అప్పటి నుండి జిల్లా ఎన్నికల నోడల్ ఆఫీసు ర్లు టిమ్స్‌కు సంబంధించిన రిపోర్ట్స్ ను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సంద ర్భంగా సోషల్ మీడియా యూనిట్, కాంప్లె యింట్ రిడ్రసల్ సెల్ మానిటరింగ్ సెల్, 1950 కాల్ సెంటర్ యన్‌జిఎస్ పి యూనిట్, ఎంసిసి మానిటరింగ్ యూనిట్, రిక్వెస్ట్ అండ్ పర్మిషన్ మేనేజ్మెంట్ యూనిట్, రిపోర్ట్స్ మేనేజ్మెంట్ యూనిట్, హ్యూమన్ రిసోర్సెస్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ యూ నిట్, ఎలాక్టోరల్ రోల్స్ మరియు ఎపిక్ కార్డ్స్ మేనేజ్మెంట్ యూనిట్, పోలింగ్ స్టేషన్స్ మేనేజ్మెంట్ యూనిట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్ యూనిట్, బ్యాలట్ అండ్ పోస్టల్ బ్యాలట్ మేనేజ్మెంట్ యూనిట్, హెూమ్ ఓటింగ్ ఫర్ ఆబ్సెంటీ వోటర్స్, మెటీరీయల్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ యూనిట్, ట్రాన్స్ పోర్టేషన్ మేనే జ్మెంట్ యూనిట్, కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ యూనిట్, అబ్జర్వర్ యూనిట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్ యూనిట్, స్వీప్ మేనేజ్మెంట్ యూనిట్, లా అండ్ ఆర్డర్ మేనే జ్మెంట్ యూనిట్, ఈవిఎం మేనేజ్మెంట్ యూ నిట్, నామినేషన్స్ మేనేజ్మెంట్ యూనిట్, పోల్ డే అరేంజ్మెంట్స్ యూనిట్, స్పెషల్ నీడ్స్ మేనేజ్మెంట్ టిమ్స్ రోజు వారీ నివేదికల రిజిస్టర్లు పరిశీలించారు. ఏ రోజుకు సంబం ధించిన నివేదికల రిపోర్ట్సను అదే రోజు సంబందితా ఆర్ఓ ద్వారా జిల్లా ఎన్నికల అధి కారికి పంపించాలన్నారు. జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రావడం జరుగుతుందని వారు మీ రోజు వారీ నివేదికల రిజిస్టర్లను పరిశీలిం చడం జరుగుతుందన్నారు. నోడల్ ఆఫీసర్లు కు కేటాయించిన సహాయక సిబ్బంది తప్పని సరిగా నోడల్ ఆఫీసర్లు తో పాటుగా ఉండాల న్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మొదటి ఫస్ట్ షిఫ్ట్, రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు రెండో షిఫ్ట్ గా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లోని వివిధ రకాల టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు దిశ నిర్దేశం చేస్తున్న చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

# చంద్రబాబు మాటలకు ప్రజలు నవ్వుతున్నారు : ఎంపీ రెడ్డెప్ప

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో చంద్రబాబు మాటలకు ప్రజలు నవ్వు కుంటున్నారని ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్‌లు పేర్కొన్నారు. బుధ వారం వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లా డుతూ భర్తలకు భోజనం పెట్టొద్దని చంద్రబాబు ఎలా వాక్యానిస్తారని ప్రశ్నించారు. వైసిపిని చూసి చంద్రబాబు భయపడి డబ్బు ఉన్న అభ్యర్థు లను పోటీలో నిలబెడుతున్నాడని అన్నారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కుప్పం ఎమ్మెల్సీ భరత్ క్యాంప్ కార్యా లయం నందు బుధవారం పత్రిక విలేకరులు సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు గత 5 సం లుగా వైసీపీ అబివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొంది టీడీపి నే అన్నారు. వైసీపీ అదికారంలోకి వచ్చిన తర్వాత కొత్త నాయకులును చాలా మంది నీ తయారు చేశామన్నారు. సర్పంచ్‌కు, ఎంపిటిసి, జెడ్పీటీసీలు ఇలా వైసీపీ క్యాడర్ పెరిగింది అన్నారు. కుప్పం టీడీపీ కంచుకోటను ఈ సారి వైసీపీ బద్దలు కొట్టబోతున్నమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి ఎమ్మెల్యేగా భరత్ గెలవడం, కుప్పంలో బాబును ఓడించడం ఖాయం అన్నారు. హంద్రివ కాలువ గురించి అందరికీ తెలిసిన విషయమే.. రాబోయే రోజుల్లో అన్ని చెరువులు నిండుతుంది అన్నారు. ఇచ్చిన మాట కోసం వైసీపీ ఎప్పుడూ మాట తప్పం మడమ తిప్పమని చంద్ర బాబు అబద్ధాలును ప్రజలు నమ్మే పరిస్థితి లో లేదన్నారు. రాష్టానికి జగన్ మళ్లీ సీఎం అవ్వబోతున్నారు అన్నారు. చంద్రబాబు భ్రమలో ఉన్నారని జగన్ మహిళ పక్ష పాతి.. అని మహిళ సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టీన పార్టీ వైసీపీ అన్నారు. కుప్పం నియోజక వర్గానికీ 35 సం లుగా చంద్రబాబు ఏమి చేయలేదన్నారు. కుప్పంను సింగపూర్ చేస్తాం అన్నావు ఇప్పుడు ఏమైంది అని ప్రశ్నించారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించండి

### - ఎన్నికల అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తిరుపతి నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించి, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉం డేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి నియో జకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్ తెలి పారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై బుధవారం డిఎస్పీ, సిఐలు, ఎస్ ఐలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎ న్నికల అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ గ తంలో ఏవైన పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు జరిగుంటే ఆ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క పోలిం గ్ బూత్‌ను తనిఖీ చేసి, అక్కడ ఎంతమంది సిబ్బందిని నియమించాలి, ఏఏ స్థానాల్లో విధు లు కేటాయించాలో అనే విషయాలపై ఒక నివేదికను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు రాకుండా వుండేం దుకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్పి సురేందర్ రెడ్డి, అద నపు ఎన్నికల అధికారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అలిపిరి, ఈస్ట్, వెస్ట్, ఎస్ వి యూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.






## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కోడివాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని బుధవారం గూడూరు పంచాయతీ రాజ్ ఇన్చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేము విజయానంద దయాల్ ఆ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేయడం వలన ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలన్న ఎలక్షన్ కమిషన్ నిబంధన లమేరకు, కనీస వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్ ఇన్చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

## మృత్యుంజయస్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ అభీష్టద మృత్యుంజయ స్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి కమలాకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో హుండిలెక్కింపు జరిగినది. స్వామివారికి హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 37,610 రూపాయలు. ఈ హుండీ లెక్కింపులో బ్యాంకు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది హరిప్రసాద్, పరకామణి సిబ్బంది పాల్గొన్నారు.

## పాతనాలపాడు పోలింగ్ కేంద్రం పరిశీలన

**డక్కిలి మేజర్‌న్యూస్ :** మండలంలోని పాతనాలపాడు పోలింగ్ సెంటర్‌ను బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తనిఖీ చేశారు. ఎలక్షన్ రోజున ఓటర్లకు, పోలింగ్ అధికారులు సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక పంచాయతీ కార్య దర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులుదే అన్నారు. ఈ సందర్భంగా పరిసరాలను సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామాల్లో రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారానికి సైతం అనుమతులు తీసుకోవాలని, ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధన ప్రకారం నడుచుకోవాలన్నారు. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ప్రజలు పార్టీలు వివాదాలకు దూరంగా ఉండి ఎన్నికలు సజావుగా జరిగేటట్లు చూడాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, వీఆర్వో మోహన్, పంచాయతీ కార్యదర్శి, సచివాల సిబ్బంది ఉన్నారు.



## ఎన్నికల ప్రచారంలో మృతదేహానికి నివాళులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కూనేపల్లికి చెందిన బోడేయ్య అనారోగ్యంతో మరణించారు. మరణ వార్త తెలుసుకొని టిడిపి నాయకులు హుటా హుటీనా కూ నేపల్లికి చేరుకొని బోడయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబానికి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి ప్రకాష్ తాటి రెడ్డివెంకటేష్ రెడ్డి, గుండెకాయల బాబు, పనతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి

### - టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ థామస్

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** రాబోయే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ తెలిపారు. బుధవారం జిఎంఆర్ పురం గ్రామ పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరా రు అదేవిధంగా టిడిపి అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని తాను ఎమ్మెల్యే అయి తే నియోజకవర్గంలోకి పరిశ్రమలను తీసుకొస్తా



నని దాని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. టిడిపిని అత్యధిక మెజార్టీ గెలిపిం చి, మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రి చేయాలని, ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో లోకేష్, బాలాజీనాయుడు, సిద్దయ్య శెట్టి, గుర్రప్ప, పుల్లూరుబాబు, భాస్కర్‌నాయుడు, కే. కుమార్, బాబునాయుడు, గురునాథం, లోకనాథం, నిరంజన్‌రెడ్డి, దొడ్డ హేమాద్రి యాదవ్, నాగయ్య యాదవ్, మహేష్, రవి పాల్గొన్నారు.

# వైకాపా నుండి టీడీపీలోకి వలసలు

**డక్కిలి మేజర్‌న్యూస్:** డక్కిలి పంచాయతీ కందులవారి పల్లి గ్రామం నుండి వైకాపా నుండి టీడీపీలోకి బుధవారం పలువురు చేరినారు. స్థానిక టీడీపీ నాయకులు చెలికం భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు సహకారంతో వీరంతా పార్టీ మారారు. బుధవారం కందులవారిపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమక్షంలో తన్నీరు వెంకటేశ్వర్లు, తన్నీరు రఘురామయ్య, తన్నీరు ఈశ్వరయ్య, కానూరు నాగేశ్వరరావు, దవనం సుబ్రహ్మణ్యం, నిమ్మల అంకయ్య, వేపినాపి పెంచలయ్య టిడిపిలోకి రావడం జరిగింది. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని వెంకటగిరిలో తన కుమార్తె సాయి లక్ష్మీ ప్రియా మంచి మెజార్టీతో గెలుస్తుందిన్న నమ్మకం తనకుందన్నారు. టిడిపిలోకి వచ్చేవారిని సాధారంగా ఆహ్వానిస్తున్నట్లు మరి కొన్ని రోజుల్లో డక్కిలి మండలంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని అందరూ సమిష్టిగా టిడిపి విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఓపిక లేనివారు పదవుల కోసం మారేవారిని ఎవరు ఆపలేరు అన్నారు. నేడు గురువారం సాయి లక్ష్మీ ప్రియ అల్తూరుపాడు లో తన ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు, ఈనెల 29, ఏప్రిల్ ఒకటి కురుగొండ్ల రామకృష్ణ తన కుమార్తెకి మద్దతుగా



మండలంలో సమాచారం. ఏప్రిల్ 5వ తేదీ టిడిపి అభ్యర్థి అయిన కురుగొండ్ల సాయి లక్ష్మీ ప్రియ దేవుడు వెల్లంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్య స్వామిని దర్శించుకుని అక్కడ తన ప్రచారాన్ని ఆమె జరుపుతారు. అదే రోజు వైకాపా నుండి కొన్ని పంచాయతీల నుండి ముఖ్యులను టిడిపిలోకి చేర్చుకునే ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం తెలిసింది. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీనివాసులు రెడ్డి, పి పి చౌదరి, ఒంటిమిట్ట రత్నయ్య, పొట్టేళ్ల శ్రీనివాసులు, రాజా, తన్నీరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



వెల్లంపాడు జాతరలో దేవస్థానం చైర్మన్

## వెళ్ళంపాడు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మకు సారె సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని వెళ్ళంపాడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా వెళ్ళంపాడు గ్రామ ప్రజలు స్వాగతం పలికారు అనంతరం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వెళ్ళంపాడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారికి నా చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా వెళ్ళంపాడు ప్రజలందరికీ పోలేరమ్మ అమ్మవారి జాతర సందర్భంగా జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని పోలేరమ్మ అమ్మవారిని కోరుకున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెళ్ళంపాడు గ్రామ సర్పంచ్ రఘు నాయుడు, అనంత రాయల్, శశి రాయల్, నరసింహులు రెడ్డి, మునిరాజా రాయల్, శివ రాయల్, రాము రెడ్డి, శివయ్య రాజు, గ్రామ ప్రజలు తదతరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు చేయాలి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్నికల కోడ్‌ను సక్రమంగా అమలు చేయాలని,ఎన్నికల నియమావళికి లోబడి పనితీరుడాలని ఎంపీడీవో నాగరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని ఎల్లసిరి, హిస్టోల్, జంగాలపల్లి, అద్దెపూడి, కోతలగుంట, అరవపాలెం గ్రామాలలో పర్యటించి, ఉన్నత, ప్రాథమిక, అంగన్వాడీ పాఠశాలలను పరిశీలించి ఎన్నికల కోడ్‌కు అడ్డుగా ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన ప్రకటనలు, పోస్టర్లు, శిలాఫలకాలపై పేర్లు కనబడ కుండా తొలగించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమల్లో ఉన్నందున తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రభుత్వ ఉద్యోగులు ప్రవర్తించరాదని, నియమావళికి లోబడి పనిచేయాలన్నారు. అధికారులు ఎన్నికల కోడ్ అమలుకు కృషి చేయాలన్న ఎంపీడీవో మండలంలోని సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ, ప్రైవేటు ప్రాంతాల్లోని పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్స్, గోడ పెయింటింగ్‌లను తొలగించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటించి అధికారులకు సూచనలు,సలహాలు అందించి, అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.





విద్యార్థులకు ఓటు విలువను గూర్చి వివరిస్తున్న డి ఆర్డి ఏ పీడి తులసి

## విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

**- డిఆర్‌డిఎ పీడి తులసి**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు ఓటు హక్కు ఓటు విలువ పైన అవగాహన కల్పిస్తూ స్థానిక చిత్తూరు విజయం డిగ్రీ కళాశాలలో జరిగిన స్వీప్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకురాలు డిఎంకె తులసి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి డి ఆర్ డి ఎ పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా సివిజిల్, ఓటర్ హెల్ప్ లైన్, సాక్ష్యం యాప్ ల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు దాటి ఓటర్ కార్డు లభించలేని విద్యార్థులందరికీ వివరాలు తెలుసుకున్నారు. తమ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమానికి కార్యకర్తలుగా వ్యవహరించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఓటు పైన చైతన్యం కల్పించే లఘు చిత్రాలను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్, జేడిఎం సరితా రెడ్డి, విజయం కాలేజీ కరస్పాండెంట్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత తెలుగుదేశం పార్టీకే సాధ్యం

**– బొజ్జల రిషితా రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కైలాస గిరి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో పాల్గొన్న బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ మహిళలు తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవంగా ఉండేవారని, గోపాలన్న మహిళలకు శ్రీకాళహస్తిలో ఉన్నత స్థానం కల్పించరని గుర్తుచేశారు. మహిళలకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, చదువుకునే ప్రతి పిల్లలకు 15000 రూపాయలు సంవత్సరానికి ఇస్తామని తెలిపారు. డ్వాక్రా గ్రూప్ లు ఏర్పాటు చేసి మహిళలు వారి సొంత గా నిలబడానికి తొడ్పడింది నారా చంద్రబాబు నాయుడుని తెలిపారు. రాబోయే ఎన్నికలలో గోపాలన్న ఆశయ సాధన కోసం మహిళా స్వేచ్ఛ కోసం టీడీపీ –జనసేన –బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించగలరని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి విజయ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు సుమతి, కాసారం రమేష్, మీర్జా, బాబు రెడ్డి, సురేష్, తులసి, ద్రాక్షయని, కుమారి, అనూష, పద్మ చంద్రకళ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల రిషిత రెడ్డి

## చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపల్లి సూరి రెడ్డి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం యాత్రలో భాగంగా బుధవారం ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన కొత్తపల్లి సూరి రెడ్డి పుత్తూరులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి సన్మానించారు . సూరి రెడ్డి ని జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామ స్ చంద్రబాబు నాయుడుకు పరిచయం చేసి ఇటీవల నారా లోకేష్ సమక్షంలో చేరారని తెలిపారు వీరి వెంట పలువురు నాయకులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వైసీపీ బీసీల ఆత్మగౌరాన్ని దెబ్బతీశారు

**- మనస్థాపానికి గుర్రై రాజీనామా చేశా**
**- అన్నా రామచంద్రయ్య యాదవ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని, వారి ఆర్థిక మూలాలను చిదిమేస్తూ వైసిపి ఎమ్మెల్యేలు అనుసరిస్తున్న పరిణామాలతో మనస్థాపానికి గుర్రై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వానికి రాజీనా మా చేస్తున్నానని అన్నా రామచంద్రయ్య యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రాష్ట్రంలో బీసీలకు సీట్లు కేటాయింపులు తీవ్ర అన్యాయం జరిగిందని, వారికి కేటాయించిన సీట్లు కేటాయిం చకపోవడం దుర్మార్గం అన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లోనూ, రాయల సీమలోని ఎనిమిది జిల్లాల్లోనూ యాదవులకు ఎమ్మెల్యే సీటు కేటాయిం చకపోవడం బీసీలపై వైసిపి చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. విశాఖ, తిరుపతి మేయర్ స్థానాలను యాదవులకు కేటాయించి వారికి ప్రోటోకాల్ లేకుండా పెత్తందారి వ్యవస్థను అనుసరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికరాన్ని ఎమ్మెల్యేలు డిప్యూటీ మేయర్లు, రీజినల్ కో ఆర్డినేటర్లు చేతిలో ఉంచుకొని వారి ఆత్మగౌరవం దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సొంత పార్టీ నేతలపైనే అనగదొక్కే ఆలోచనలు మరింత బాధ కలిగించిందన్నారు. సమాజంలో బీసీ సామాజిక వర్గాల్లో పేరు ప్రఖ్యాతలు కలిగిన వ్యక్తుల ఖ్యాతిని దిగజార్చేలా కార్యకలాపాలు చేయడం మరింత దిగజారుడుతనానికి



సమావేశంలో తన రాజీనామా పత్రాన్ని చూపుతున్న అన్నా రామచంద్రయ్య యాదవ్

నిదర్శనంగా మిగిలిందన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి యాదవ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్ ను మీ ప్రతిభతో మీకు ఈ స్థానం రాలేదు... మా కాళ్లు పట్టుకుంటే ఇచ్చామని అనడం అధికార పార్టీ ఎమ్మెల్యేలు బీసీలపట్ల వారికున్న చిత్తశుద్ధిని బయట పెట్టిందన్నారు. భారత రాజ్యాంగం అందించిన ప్రజాస్వామ్యంలో ఇలాంటి రాచరికపోకడలను అనుసరిస్తున్న వైసిపి పార్టీ నేతల ప్రవర్తనను జీర్ణించుకోలేక రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై జరుగుతున్న పరిణామాలతో మనస్థాపానికి గుర్రై నా ఈ రాజీనామా చేశానని, ఇది వ్యక్తిగత విషయం మాత్రమేనని, ఇందులో నా కుటుంబ సభ్యులు రాజీనామాలు వారి వ్యక్తిగతమని తెలియజేశారు.

# తాగునీరు సద్వినియోగం చేసుకోండి

**- కమిషనర్ ఎం రమేష్‌బాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పురపాలక సంఘం త్రాగు నీటి అవసర నిమిత్తం ప్రస్తుతం 294 చేతి పంపులు, 42 పవర్ బోర్ వెల్స్, తెలుగు గంగా ద్వారా తాగు నీరు సరఫరా చేయడం జరుగుతున్నది. వర్షాభావ పరిస్థితివలన రాబోవు మూడు మాసములలో భూగర్భ జలాలు గణనీయంగా అడుగంటే పరిస్థితులు వున్నాయని జిల్లా కలెక్టర్, తిరుపతి వారు తెలియజేశారన్నారు. కావున పట్టణ ప్రజలు త్రాగు నీటిని వృథా చేయకుండా పొదుపు చేయాలని కోరడమైనది. అలాగే పట్టణంలో ఉన్నటువంటి వీధి కుళాయిలకు నీరు వృధా కాకుండ ఉండుటకు టాప్స్ అమర్చడం జరిగింది. వీధి కుళాయి వద్ద అవసరమగు నీరు వినియోగించిన తరువాత కుళాయిని వెంటనే కట్టివేయవలెను. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి కుళాయిల యజమానులకు ప్రత్యేక విజ్ఞప్తి ఏమనగా మీరు మీ కుళాయి కనెక్షన్ కి టాప్ విధిగా అమర్చాలి (బిగించాలి). రాబోవు ఈ మూడు నెలలు (ఏప్రిల్, మే జూన్) రోడ్డు కడగడం, వాహనాలు ఇంటి ముందు కడగడం మీరు ఏర్పాటు చేసుకున్న సంపు/ ట్యాంక్ నిండిన



వెంటనే మోటార్ వాల్ ఆఫ్ చేయవలెను. పాదచారులకు, వాహన దారులకు వేసవి దృష్ట్యా పట్టణములో చలివేంద్రములు శ్రీకాళ హస్తి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్నాము. కావున పాదచా రులు, వాహన దారులు ఈ సౌకర్యాన్ని సద్వి నియోగం చేసుకోవల్సిందిగా కోరారు. శ్రీకా ళహస్తి పురపాలక సంఘం వారి విన్నపాన్ని పట్టణ ప్రజలు మన్నించి పురపాలక సంఘం శ్రీకాళహస్తి వారికి త్రాగు నీరు విషయంలో సహకారము అదించి భవిష్యత్ తరాల వారికి త్రాగు నీరు అందిచాలని, “సేవ్ వాటర్ – సేఫ్ ఫ్యూచర్” అనే నినాదాన్ని ఆచరించాలని కోరారు. పట్టణ ప్రజలు పురపాలక సంఘం ఆదేశాలు, సూచనలు తప్పక పాటించాలి, లేని యెడల చట్ట రిత్య చర్యలు గైకోనబడునని తెలియజేయడమైనది. మీకు ఏమైనా త్రాగు నీటి సమస్య వచ్చినప్పుడు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులను సంప్రదించాలని కోరారు.

## వెంకన్న గోవులకు గడ్డి వితరణ

**పెనుమూరు మేజర్ న్యూస్:** కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి గోవులకు దాతలు పశు గడ్డి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం కలి గిరి కొండపై ఉన్న స్వామివారి గోవులకు లంకి పల్లి గ్రామా నికి చెందిన త్యాగరాజులు, నరేష్ దాతలు పశువులకు ఒక లోడ్ గడ్డి కలిగిరి కొండపై తరలించారు. ఈ వరి కసువు సు మారు రూ.2000ల వరకు విక్రయిస్తున్నాను తెలిపారు. వెం కన్న గోవులకు పశుగ్రాసం లేక అలమటిస్తూ ఉండడం తమ వంతు సహకారం అందించాలని ఈ వరిగడ్డి వితరణ చేపట్టామన్నారు. అదేవిధంగా దాతలు ముందుకు ముందు కొచ్చి పశువులకు పశుగ్రాసాన్ని అందించాలని వారు కోరా రు. ఈ కార్యక్రమంలో వెంకన్న స్వామి భక్తులు పాల్గొన్నారు.



## రూ.15 లక్షల విలువ చేసే ద్విచక్ర వాహనాలు పట్టివేత

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సులభంగా డబ్బుకు కోసం చోరీ లకు పాల్ప డుతున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.15 లక్షలు విలువైన 10 ద్విచక్ర వాహనా లను తిరుచా నూరు పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. తిరుచానూరు సిఐ శ్రీ



కాంత్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీఐ శ్రీకాంత్ రెడ్డికి రాష్ట్ర సమా చారం మేరకు ఎస్ఐ జగన్నాథ్‌రెడ్డి తన సిబ్బందితో తిరుచానూరు పరిధిలోని బుధవారం చైతన్యపురం వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన పల్సర్ వాహనాన్ని గమనించి ఆపేందుకు ప్రయత్నించారు. వారు తప్పిం చుకొని తిరుచానూరు వైపు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని వెంబ డించి పోలీసులు పట్టుకున్నారు. వారి వాహనాన్ని తనిఖీ చేయగా ఆ వాహనం తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లోకేసు నమోదైనట్లు గుర్తించారు. వారిని అదుపులో తీసుకొని విచారించారు. విచారణలో ముద్దాయిలు షేక్ సంపత్ భాష, తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి పంచాయతీ లక్ష్మీపురం చెందిన హరీష్‌గా గుర్తించారు. వీరిలో సంపత్ పై గతంలో 20 కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. 2021, 23, 24 లో ఎంఆర్ పల్లి, అలిపిరి, శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్లో 10 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు.

# ఏసీబీ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డెప్ప!

## - రూ.12వేల నగదు తీసుకుంటుండుగా పట్టుకున్న అధికారులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం స్థానిక పుత్తూరు బస్టాండ్ వద్ద టీ దుకాణంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న రెడ్డప్ప ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా అధికారులు దాడులు నిర్వహించి అతని వద్ద 12,000 నగదును స్వాధీనం చేసుకొని ఆయన్ని అదుపులో తీసుకున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది. రైతు పాస్‌బుక్ చేసుకోవడం కోసం ఆర్ఐ డబ్బు డిమాండ్ చేయగా రైతు ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్ని రైతు డబ్బు తీసుకొచ్చి ఆర్ఐ ద్విచక్ర వాహనంలో ఉంచగా ఏసీబీ అధికారులు దాడు నిర్వహించి పట్టుకున్నారు. ప్రస్తుతం తహశీల్దార్ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న రామ్‌చరణ్ దంపతులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ కథానాయకుడు రామ్‌చరణ్, ఉపాసన దంపతులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం సుప్రభాత సేవలో సతీమణి ఉపాసన., కుమార్తె క్లిమ్ కారతో కలసి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు

## : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారనీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంలో రెండు రోజుల చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసిన టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు.కుప్పంలో రెండురోజుల పాటు జరిగిన చంద్రబాబు పర్యటన విజయవంతం అయ్యిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ బుధవారం స్పష్టం చేశారు. టీడీపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ. ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ లపై ఫైర్ అయ్యారు. చిల్లర ఆలోచనలు, అవాస్తవాలు వదిలేసి నిజాలు మాట్లాడండని చురకలు అంటించారు. చంద్రబాబు కుప్పంలో ఓడిపోతే రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటామని సవాల్ విసిరారు.








ఈవీఎం మిషన్లను భద్రపరిచే స్ట్రాంగ్ గదులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** లోక్‌సభ, శాసనసభ సాధారణ ఎన్నికలు 2024 నేపథ్యంలో సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని ఈవిఎం ఇంటర్మీడియేటరీ స్ట్రాంగ్ రూంను, డా బిఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను, సత్యవేడు నియోజకవర్గంలోని పలు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మిశ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని ఈవిఎం ఇంటర్మీడియేట్ స్ట్రాంగ్ రూంను, డా. బిఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను, పలు పోలింగ్ కేంద్రాలను సత్యవేడు నియోజకవర్గ ఈఆర్ఓ నరసింహులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా దాసుకుప్పం నందు మండల పరిషత్తు ఆదర్శ పాఠశాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 278, 279లను, మదనంబేడు గ్రామంలోని మం. పరిషత్ ఆదర్శ పాఠశాల నందలి 266, 267, 268 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల్లో బియల్వో, విఆర్ఎల విధులపై, వారికి మాక్ పోల్, ఈ విఎం ఆపరేషన్ పై, ఏఎస్డి లిస్ట్‌పై అవగాహన కల్పించారు. పోలింగ్ విధులకు వచ్చే సిబ్బందికి, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సిన వసతులను అడిగి తెలుసుకుని వారికి దిశా నిర్దేశం చేశారు. బిఎల్వో వారు నిర్వహించాల్సిన విధులపై, రిజిష్టర్లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సెక్టరాల్ అధికారి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు ఉండేలా చూడాలని,గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్ట్రాంగ్ రూం, పోలింగ్ కేంద్రాల్లో ని వాకిళ్ళ, కిటికీలు తదితర భద్రత అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజినేయులు, సెక్టరల్ అధికారి సుబ్బారావు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### 48 గంటల ముందే...

# ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరి

## - చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు



అధికారులకు సూచనలు చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలు ప్రచారాలు,ర్యాలీలు, సమావేశాలకు నిర్వహణకు సంబంధించి 48 గంటల ముందే పర్మిషన్ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, 172 చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు తహశీల్దార్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ ఏ ఆర్ ఓ.డాక్టర్ జె.అరుణ, డిఎస్పీ రాజగోపాల్ రెడ్డితో కలసి172 చిత్తూరు నియోజక వర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన వివిధ రకాల నోడల్ ఆఫీసుర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రచారాలు,ర్యాలీలు, సమావేశాలకు నిర్వహణకు సంబంధించి 48 గంటల ముందే ఆర్ఓ నుండి పర్మిషన్ పొందిన తర్వాత నే సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకోవలన్నారు. పర్మిషన్లు పొందినను నిబందలను ప్రకారంగానే రాజకీయ పార్టీలు ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించుకోవలన్నారు, విఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టిమ్స్ వారు ఇచ్చే రిపోర్ట్స్‌ను ఎక్స్పెండిచర్ కు జమచేయాలని నోడల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. మోడల్ కోడ్ ఆప్ కంటాక్ట్ ఎక్కడ కూడా వైలేషన్ జరగకూడదని తెలిపారు. చిత్తూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల వైలేషన్‌కు సంబందించి ఫిర్యాదులు చేయవచ్చునని,పిర్యాదు అందిన వెంటనే సంబంధిత టీమ్ అక్కడికి వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా లౌడు స్పీకర్లు ద్వారా ఎక్కువ సౌండ్ వస్తుందని ప్రజల నుండి ఫిర్యాదులు రావడం జరిగిందని, లౌడు స్పీకర్లు తో ఎక్కువ సౌండ్ కలిగించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 16 నుండి ఏప్రిల్ 17 వరకు అయ్యిన ఖర్చులను సంబందితా పార్టీలకు ఖాతాలకు జమచేయాలని, 18 నుండి అభ్యర్థి వారి పార్టీకి జమచేయాలన్నారు. ఈ నెల 16 నుండి అన్ని టిమ్స్ రిపోర్ట్స్ ను అప్ డేట్ చేయాలన్నారు.ఎన్నికల పరిశీలకు వచ్చిన తర్వాత వారు అన్ని రికార్డులను పరిశీలించడం జరుగుతుందన్నారు. వివిధ రకాల టిమ్స్‌కు సంబంధించి రిపోర్ట్స్ ను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు కు నెట్వర్క్, వీల్ చైర్స్ సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా సభలు సమావేశాలు ప్రచారాలకు సంబంధించి ఎస్ఎస్ టి, విఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టిమ్స్ వీడియో కవరేజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో గుడిపాల,చిత్తూరు తహశీల్దార్‌లు, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీఓలు రాజశేఖర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి సంబంధిత టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



# ప్రజా సంక్షేమం జనసేన లక్ష్యం

**ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జీవకోనను ఆదర్శ డివిజన్ గా మారుస్తాం**
**కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా తిరుపతిలో అబద్ధపు ప్రచారాలు**
**పవిత్ర నగరాన్ని అపవిత్రం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీవారి ఆగ్రహానికి గురికాక తప్పదు**
**జీవకోన ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అండగా నిలుస్తాం**
**జీవలింగేశ్వర స్వామి ఆశీస్సులతో జనసేన ఇంటింట ప్రచారం ప్రారంభం**
**గాజు గ్లాసుకి ఓటు వేసి ఆదరించాలని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపు**







తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...ప్రజా సంక్షేమం తిరుపతి అభివృద్ధి లక్ష్యంగా పవన్ కళ్యాణ్ ఆలోచనలు, చంద్రబాబు అనుభవం, మోది డబుల్ ఇంజన్ సర్కార్ తో తిరుపతి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా అభివృద్ధి చేస్తానని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకపిలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకొని జనంలోకి జనసేన ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం కపిలతీర్థం సర్కిల్ నుంచి లీలామహల్, అమెరికన్ బార్, సత్యనారాయణపురం మీదుగా జీవకోనలోని జీవలింగేశ్వర స్వామి ఆలయం వరకు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మోహన్, టీడీపీ నేతకోడూరు బాలసుబ్రమణ్యం, బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,భారీ ర్యాలీ జనసంద్రంతో ఆలయానికి చేరుకున్నారు. జీవకోన జీవ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం నవజీవన్ కాలనీలోని గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకొని జనంతో జనసేన ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించారు. టీ షాపులో టీ తయారుచేసి జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసుని ప్రజలకు చూపి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2009లో ఎమ్మెల్యేగా చిరంజీవి ఎన్నికల ప్రచారంలో ముందుగా జీవకోనలోని జీవలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొంది ప్రచారం ప్రారంభించారని, అదేవిధంగా తాను కూడా జీవలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రచారం ప్రారంభించాను అని చెప్పారు. ఈరోజు రేపు జీవకోన డివిజన్లో ప్రచారం నిర్వహిస్తా మన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జీవకోనను ఆదర్శ డివిజన్ గా మారుస్తామని తెలియజేశారు. జీవకోన ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అభివృద్ధి పేరుతో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అమృత స్కీం నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకొని ఒక్క రూపాయి డివిజన్ కు ఖర్చు పెట్టకుండా వైసిపి ప్రభుత్వం నిధులు చెప్పుకోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డివిజన్లో తాగునీరు సిమెంట్ రోడ్లు డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. జీవకోనలో ఇళ్ళ క్రమబద్ధీకరణ సమస్య ను పరిష్కరించడంలో ఎమ్మెల్యే భూమన విఫలమయ్యారు. రానున్న ప్రభుత్వంలో డివిజన్ లోని ఇళ్ళ పట్టాల క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కొందరి వల్ల జీవకోనకు చెడ్డ పేరు వస్తుందని, నగరంలో ఏ మూల నేరాలు జరిగిన జీవ పనులు పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా సోదరులు నిరసిస్తున్నారని మండిపడ్డారు. గంజాయి అమ్మకాలను ఎమ్మెల్యే ఆయన కుమారుడు ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. గంజాయి అమ్మకందారునులను శిక్షించి జీవకోన లో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతామని తెలియజేశారు. పవిత్రమైన తిరుపతి నగరాన్ని అపవిత్రం చేస్తూ అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే ఆయన కుమారుడును శ్రీవారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తిరుపతి నగర మేయర్ ను తన స్వార్థం కోసం డిప్యూటీ మేయర్ అభినయ్ డమ్మీగా మార్చేసి, మేయర్ అధికారాన్ని మొత్తం ఆయన గుంజుకున్నారని విమర్శించారు.ఇలాంటి పెద్ద మనుషులు న్యాయం మహిళా సాధికార గురించి గొప్పలో చెప్పుకోవడం వారికే చెలుతుందన్నారు. జీవకోన లో నిర్మించిన రెండు మాస్టర్ ప్లాన్ రోడ్లకు ప్రభుత్వ అనుమతులు లేవు, రోడ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించలేదు వారందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. టిడిఆర్ బాండ్ల పేరుతో ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి లు దోచుకున్న డబ్బును కక్కిస్తాన్నారు.వచ్చే కూటమి ప్రభుత్వంలో రోడ్లు కారణంగా ఇల్లు కోల్పోయిన బాధితులందరికి న్యాయం చేస్తానన్నారుఒక్క అవకాశం ఇవ్వండి తిరుపతి నగరం తో పాటు జీవకోన డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు రెండు చేతులు జోడించి ప్రజలను అభ్యర్థించారు. ముందుగా ర్యాలీగా బయలుదేరిన వారికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలుతో స్వాగతం పలికారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రార్టీ అధినేత ప్రజల బాగుకోసం మాత్రమే కొన్ని మెట్లు తగ్గారన్నారు. ఉమ్మడి అభ్యర్థి విజయమే రాష్ట్రంలో ఆరాచక పాలనకు చరమగీతం పాడుతుందన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యం అన్నారు. అధినేత నిర్ణయించిన వ్యక్తిని తిరుపతి నుంచి గెలిపించి కానుకగా ఇస్తామన్నారు. ప్రజలకు ఈ 5 ఏళ్ళ రాక్షస పాలనలో బాధపడుతున్నారు వారికి అండగా జనసేన టీడీపీ బీజేపీ పార్టీలు ఎక్కమయ్యాయి. ప్రజల శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్, మోడీ, చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేసి రాష్ట్ర ప్రజలకు మేలుచేస్తాం అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన జనసేన నగర నాయకులు వార్డ్ ఇన్చార్జులు జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు.

## ఇంకుబేషన్ సెంటర్‌కు 47.9 లక్షల నిధులు మంజూరు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**న్యూఢిల్లీ జీవసంకేతిక విజ్ఞాన విభాగం బయోటెక్నాజీ పారిశ్రామిక పరిశోధన సహాయ మండలి మహిళా వర్సిటీ ఉమెన్ బయోటెక్ ఇంకుబేషన్ ఫెసిలిటీకి మంజూరైన 47.9 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం విడుదలైన నిధుల పత్రాన్ని ఆ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ భారతి, రిజిస్టర్ ఎన్ రజినిలు సెంటర్ సీఈఓ ప్రొఫెసర్.కళారాణి, ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్.విద్యావతికి అందజేశారు. విసి భారతి మా ట్లాడుతూ విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, గ్రామీణమహిళలు వినూత్న అవిష్క రణలు వినియోగానికి, శిక్షణ అందించడానికి సెంటర్ ఈ ని ధులను వినియోగిస్తామని తెలిపారు. ఉమెన్ బయోటెక్ ఇంకుబేషన్ సెంటర్ అభివృద్ధి, నిర్వహణకు కృషి చేస్తున్న సెక్రెటరీ ప్రొఫెసర్.జ్యోతి, ప్రొఫెసర్ విద్యావతి, ప్రొఫెసర్ క ళారాణి సెంటర్ లో పనిచేస్తున్న సభ్యులందరికీ వి.సి, రిజి స్ట్రార్ అభినందనలు తెలిపారు.

## తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస గెలుపు కోసం ప్రచారం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం డిఎంపురం పంచాయతీ డిఎం పురం హరిజనవాడ బిసి కాలనీ గ్రామంలో ప్రచార రథంతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు... ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి రాబోయే ఎన్నికల్లో డాక్టర్ థామస్ కు ఓటు వేయాలని కోరారు... డాక్టర్ థామస్ ి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఈకార్యక్రమంలోగ్రామస్తులు వెంకటముని ఎలుమలై ,శివ రాజు యోన, మధు, సుమన్,చంద్రబా బు,రాజా, మ రియు యువకు లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కుంబాభిషేకానికి పట్టు వస్త్రాలు సమర్పణ..!

**వస్త్రాలు తీసుకుని వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి... సాదర స్వాగతం పలికిన గ్రామస్తులు**



**రామచంద్రపురం,సేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలం పుల్లమ నాయుడు కండ్రిగ గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకంకు ఎమ్మెల్యే చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. కుంబాభిషేక ఉత్సవంలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి గ్రామానికి పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. స్వామి దర్శనం తర్వాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, ఎంపీటీసీ రాజేష్, పుల్లమనాయు డుకండ్రిగ వైఎస్ఆర్సిపి నాయకులు చిరంజీవి నాయుడు, భక్తవత్సల నాయుడు, గజేంద్ర నాయుడు, కేసులు రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రూ.15 లక్షల ద్విచక్ర వాహనాలు పట్టివేత



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** ఈజీ మనకి అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 15 లక్షలు విలువైన 10 ద్విచక్ర వాహనాలను తిరుచానూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీఐ శ్రీకాంత్ రెడ్డి కి రాష్ట్ర సమాచారం మేరకు ఎస్ జగన్నాథ్ రెడ్డి తన సిబ్బందితో తిరుచానూరు పరిధిలోని బుధవారం చైతన్యపురం వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన పల్సర్ వాహనాన్ని గమనించి ఆపేందుకు ప్రయత్నించారు. వారు తప్పించుకొని తిరుచానూరు వైపు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. వారి వాహనాన్ని తనిఖీ చేయగా ఆ వాహనం తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనట్లు గుర్తించారు. వారిని అదుపులో తీసుకొని విచారించారు. విచారణలో ముద్దాయిలు షేక్ సంపత్ భాష, తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి పంచాయతీ లక్ష్మీపురం చెందిన హరీష్ గా గుర్తించారు. వీరిలో సంపత్ పై గతంలో 20 కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. 2021, 23, 24 లో ఎంఆర్ పల్లి, అలిపిరి, శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్లో 10 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు.వారిచ్చిన సమాచారం మేరకు 9 వాహనాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన వాహనాలు 15 లక్షలు ఉంటుందన్నారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర ఐటీడీపీ కమిటీ కమిటీ ఏర్పాటు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...తిరుపతి నగర ఐటీడీపీ కమిటీని తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఏర్పాటు చేశారు. ఐటీడీపీ అధ్యక్షులుగా వై. మునిచంద్ర, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, ముగ్గురు ఉపాధ్యక్షులు, ఇద్దరు అధికార ప్రతినిధులు, ఐదుగురు ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆరుగురు సెక్రటరీలుగా నియమించారు. ఈ మేరకు బుధవారం సుగుణమ్మ నివాసంలో వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, మబ్బు దేవనారాయణరెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, బి.జి.కృష్ణ యాదవ్, కుమరెమ్మ, కరాటే చంద్ర, టిడిపి నాయకులు, మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### : విసి ఆచార్య వంగిమల్ల శ్రీకాంత్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య వంగిమల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎంఎక్స్ ప్లోయార్ 2024 కార్యక్రమాన్ని బుధవారం కళాశాలలోని సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి శ్రీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ప్రస్తుత తరుణంలో వస్తున్న నూతన పోకడలు ఆధునిక పరిజ్ఞానం పరిశోధనల పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగి పట్టుదలతో నిరంతర అధ్యయనం చేయాలని సూచించారు. మెకానికల్ ఇంజనీరింగ్ కు మనోవిజ్ఞాన శాస్త్ర అంశాలతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ వి ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన అంశాలను శిక్షణ కార్యక్రమాలను అవగాహన చేసుకుని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య దామోదర్ రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ దివాకర్ రెడ్డి, కన్వీనర్ ఆచార్య హేమ, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న పాండూరులో పోలీసు కవాతు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బిఎస్‌ఎఫ్ సిబ్బందితో కలిసి శ్రీసిటీ డిఎస్పి పైడేశ్వర్ రావు,సిఐ భాస్కర్,యస్ ఐ.గౌస్ పీర్,శ్రీకాంత్ శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల ప్రజలకు మేము ఉన్నాము అంటూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని కవాతు నిర్వహించారు.



## కన్వీనర్‌ను పరామర్శించిన పలువురు నాయకులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం సోదరులు ఒబ్బు పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి తిరపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి బుధవారం చెంబెడు గ్రామానికి చేరుకొని ఒబ్బు వెంకటరత్నం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఒబ్బు వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.

## సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కడుదాం : కిలివేటి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు, సులూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు . మండలంలోని చిల్లకూరు గ్రామం నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నివాసం నందు పార్టీ చేర్పుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సులూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గన్ని రాష్ట్రములో మొదటి స్థానంలో అధ్యధిక మెజారిటీ తెచ్చి జగన్ మోహన్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని వారు సభాముఖంగా తెలిపారు.మండలంలోని అన్ని పంచాయతీలో ఏ పంచాయతీ అధ్యధిక మెజారిటీ వస్తుందో వారికి రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు లభిస్తాయని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, జేసీస్ కన్వినర్ రఘునాయిడు,శ్రీ కాళహస్తి స్వామి దేవస్థానం ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబెర్ సుందర్ రామి రెడ్డి నాయకులు మోహన్ రెడ్డి, పివి రమణ రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఎల్లు మోహన్, అట్ల కృష్ణయ్య, సాగి జితేంద్ర, బండి బాలు, కన్నలి బాలాజీ,శ్రీపురం మునిరాజ, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వినర్ ఇలుపూరి నాగరాజు, మండల సోషల్ మీడియా కన్వినర్ వంశీ పాల్గొన్నారు.

# వైసీపీలో బీసీలకు సముచిత స్థానం

**- తిరుపతిలో బీసీలకు ఉన్నతపదవులు భూమన కుటుంబం ఘనతే**
**- అన్నా రామచంద్రయ్య తీరు పట్ల యాదవ నేతల ధ్వజం**



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గానికి సముచిత కల్పించి వారిని ఆదరించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కిందని, తిరుపతిలోని బీసీలను ఆదరించి వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత భూమన కుటుంబానికే దక్కుతుందని వైఎస్ఆర్సీపీ యాదవ నేతలు అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయార్ డాక్టర్ శిరీష, వైఎస్ఆర్సీపీ నేతలు కట్టా గోపియాదవ్, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసు యాదవ్, తిరుమల వైఎస్ఆర్సీపీ నేత శరత్ యాదవ్ మాట్లాడారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గాతనికి సముచిత స్థానం లభించిందని, అన్ని రంగాలలో వారికి గౌరవం దక్కిందన్నారు. తిరుపతి కార్పొరేషన్ మేయర్ ఓసీ స్థానమైన ఇచ్చిన మాట మేరకు బీసీ మహిళకు తొలి కార్పొరేషన్ మేయర్ అవకాశం కల్పించిన ఘనత ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా వారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న భూమన కుటుంబానికి రుణపడి ఉంటామున్నారు. గతంలో ఎవ్వరూ చేయని విధంగా తనతో పాటు డెప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కలిసి సమిష్టి కృషితో తిరుపతిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అన్నింట తనను గౌరవించారు తప్ప ఎక్కడ అగార పరచలేదని స్పష్టం చేశారు. మేయర్‌ని అగౌర పరుస్తున్నారని అన్న రామచంద్రయ్య ఎన్నికల సమయంలో మాట్లాడడం విడ్డూరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం గతంలో 19 మహిళలకు అవకాశం కల్పిస్తే. ప్రస్తుతం 24 మంది మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించారన్నారు. నమ్మిన సిద్ధాంతంతో ఎక్కడైనా కుర్చుతో కష్టపడితో గుర్తింపు వస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. తిరుమల వైఎస్ఆర్సిపీ యాదవ నేత శరతియాదవ్ మాట్లాడుతూ విలువలు పాటించి నమ్మన వారిని ఆదరించి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వమని తెలిపారు. యాదవులను అక్కున చేర్చుకొని సమానస్థితిలో నిలిపే ప్రయత్నం చేస్తున్న నాయకుడు భూమన కరుణాకరరెడ్డి అని స్పష్టం చేశారు. 2017 పీడీ యాక్ట్ నుంచి కాపాడిన కరుణాకకరెడ్డి నీ రాజకీయ అవకాశం భూమన కరుణాకరరెడ్డి కల్పించారన్న విషయాన్ని అన్నారామచంద్రయ్య విస్మరించి యాదవులకు న్యాయం చేయలేదని తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పడం విడ్డూరమన్నారు. వెస్ఆర్సీపీ సభ్యత్వానికి రాజీనామా చేయడం హాస్యాస్పదమన్నారు. తన స్వభాభపేక్ష కోసం ప్రభుత్వంపై భూమన కుటుంబంపై విమర్శలు చేయడం మంచికాదని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కట్టా గోపియాదవ్, వాసు యాదవ్ మాట్లాడుతూ రాజకీయంగా కిందనున్న నిన్ను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి రాజకీయ గౌరవం కల్పించిన విషయం గుర్తించుకోవాలన్నారు. అలాగే మీ కుటుంబంలో అద్దతిని కార్పొరేటర్లు చేసి గౌరవించారని తెలిపారు. తన ఆకాంక్ష మేరకు మేయర్ పదవి ఇవ్వలేదన్న దురుద్దేశంతో ఎన్నికల సమయంలో రాజీనామా చేయడంతో మీ అక్కను బహిర్గతమైందన్నారు. యాదవుల సంక్షేమానికి ఏను చేయకపోయినా, వారిని తన స్వప్రయాజనానలకు వాడుకున్న చరిత్ర అన్నా రామచంద్రయ్యదని తెలిపారు. ఎన్నికల వేళ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తే వారు నమ్మేపరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ యాదవ నేతలు తులసీ యాదవ్ గీతా యాదవ్, అరుణ్ యాదవ్, మోహన కృష్ణా యాదవ్, కార్పొరేటర్ ఉమా అజయ్ పాల్గొన్నారు.

# డాక్టర్ కటాక్షమ్మ పాల్‌రాజ్ ధర్మనిధి ఉపన్యాసం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగు అధ్యయన శాఖ, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రెవరెండ్ డాక్టర్.కటాక్షమ్మ పాల్ రాజ్ ధర్మనిధి ఉపన్యాసం బుధవారం సెమినార్ హాల్, హ్యూమానిటీస్ బ్లాక్ -1 నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తెలుగు అధ్యయన శాఖ ఇన్చార్జి అధ్యక్షులు.
డాక్టర్.వై.సుభాషిని మాట్లాడుతూ స్త్రీల పట్ల ఉండే వివక్షను రెవరెండ్ స్వర్గీయ డాక్టర్.కటాక్షమ్మ పాల్ రాజ్ ధర్మనిధి ఉపన్యాసంలో తెలియజేశారు. స్త్రీకి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం ముఖ్యమని పేర్కొన్నారు. స్త్రీల ఉన్నతికి అవసరమైన అంశాలను తెలియ చేయడానికి ఈ రకమైన సభలను ఏర్పాటు చేస్తున్నాం అని చెప్పారు. స్త్రీ అభ్యుదయ రచనలు గురించి చెప్పి వాటి ఆవశ్యకతను పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాన వక్త శ్రీజిల్లేళ్ళ బాలాజీ (కవి,కథ, నవలారచయిత, అనువాదకుల, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తిరుపతి) వారు "తెలుగు తమిళ రచనల్లో స్త్రీ వ్యక్తిత్వ వికాసం" అనే అంశం మీద మాట్లాడుతూ సృష్టి నుండి స్త్రీ పడే కష్టాలు ఆయన గుర్తు చేశారు. భర్త చాటు భార్యగా ఉన్న స్త్రీ ఎన్ని కష్టాలు పడుతుందో వారు సీతాదేవి పాత్ర ద్వారా వివరించారు. అహల్య జీవితం గురించి వారు ఆధునిక దృక్పథంతో వివరించారు. సిద్ధార్థ గౌతముడు జీవితంలో యవ్వనం వరకే తరువాత జీవితం వ్యర్థమేనా అని అనుకొని జీవితాన్ని జ్ఞానం వైపు నడిపిన మార్గాన్ని వివరించారు. ఈ కోణంలో సిద్ధార్థ గౌతమన్ని వివాహం చేసుకున్న యశోదర జీవితం ఏంటి అని ప్రశ్నించారు. స్త్రీవాదం గురించి ఆయన మాట్లాడుతూ ఓల్గా నోర్ముయ్ కథ, పి.సత్యవతి రాసిన సూపర్ మామ్ సింద్రోమ్, మాక్కొంచెం నమ్మకమివ్వండి వంటి తెలుగు కథలు జయకాంతం రాసిన శిలువ అగ్ని ప్రవేశం,గంగ ఎక్కడికెళుతోంది, పర్యవసానం, ఎంపిక వంటి తమిళ కథలను పూలిచ్చినామే ఎన్. గోపాలకృష్ణ , అరుంధతి అనే కథలో స్త్రీని అర్థం చేసుకోవాలని స్త్రీకి సమాజంలో గౌరవనీయమైన స్థానం కావాలని వారు కాక్షించారు. ఈ కార్యక్రమానికి సంచాలకులు డాక్టర్.డి.యువశ్రీ మాట్లాడుతూ తెలుగు అధ్యయన శాఖలో జరిగే ధర్మనిధి ఉపన్యాసం కార్యక్రమాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.గౌరీ, డాక్టర్.బి.లక్ష్మీ ప్రియా, రాసాని, నాగార్జున, ఆర్. సి.కృష్ణస్వామి రాజు అలాగే వివిధ శాఖలు తెలుగు ఆంగ్లం స్టాటస్టిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల ఇంఛార్జిలు నియామకంలో భాగంగా మొట్టమొదటిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జిగా వినుత కోటా నసాగిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియామక పత్రాన్ని బుధవారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో వినుతకి అందించడం జరిగింది.

